# అభివృద్ధి అంటేనే కేసీఆర్

**బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి పన్యాల భూపతిరెడ్డి, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి**



జీడిపల్లి, గొల్లగడ్డలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి పన్యాల భూపతిరెడ్డి, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి

మనోహరాబాద్, నవంబర్ 26 : అభివృద్ధి అంటేనే కేసీఆర్ అని, కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ప్రజాసంక్షేమం కోసం అహర్నిషలు కష్టపడ్డాడని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి పన్యాల భూపతిరెడ్డి, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి అన్నారు. మనోహరాబాద్ మండలం రంగాయిపల్లి, జీడిపల్లి, గొల్లగడ్డలో సర్పంచ్‌లు నాగభూషణం, నాయకుని రేఖామల్లేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పురం మహేశ్ ముదిరాజ్, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, సీఎం కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్కుల మహిపాల్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు బాబు, మైజార్టీసెల్ అధ్యక్షుడు జావీద్‌పాషా, నాయకులు వార్డు సభ్యులు, నాయకులు మహేశ్, శ్రీను, మురళి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మనోహరాబాద్‌లో ఇంటింటా ప్రచారం



మెదక్ మనోహరాబాద్ మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతా శేఖర్‌గౌడ్, నేతలు

మనోహరాబాద్, నవంబర్ 26 : అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించి మూడోసారి గజ్వేల్ నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలిపించాలని మెదక్ జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతా శేఖర్‌గౌడ్ అన్నారు. మనోహరాబాద్ మండల కేంద్రంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కృష్ణాగౌడ్, ఉప సర్పంచ్ మహేందర్‌గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మహిపాల్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జావిద్ పాషా, సలీముద్దీన్, ఆత్మకమిటీ డైరెక్టర్ భిక్షపతి, నాయకులు నరేందర్‌గౌడ్, యూసూఫ్, లచ్చయ్య, మల్లికార్జున్, శైలేందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న కాళ్లకల్ ఉప సర్పంచ్ తుమ్మల రాజు యాదవ్

మనోహరాబాద్, నవంబర్ 26 : కాళ్లకల్ గ్రామానికి చెందిన కొత్తూరి కార్తిక్ ఈనెల 23న మనోహరాబాద్ మండలం దండుపల్లి వద్ద లారీ ఢీకొని మృతి చెందాడు. బీఆర్ఎస్ కార్యకర్త అయిన కొత్తూరి కార్తిక్ తూప్రాన్ పట్టణంలోని ఓ శుభ కార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా మృత్యువాత పడ్డారు. ఆదివారం కాళ్లకల్ ఉప సర్పంచ్ తుమ్మల రాజు యాదవ్ ఆధ్వర్యంలో కుటుంబాన్ని పరామర్శించి, రూ. 25వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. వార్డు సభ్యులు ఎండీ ముస్తఫా, వీరబోయిన నరేశ్, రాగం దుర్గేశ్ యాదవ్, పెదింటి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల ప్రలోభాలను పసిగట్టాలి

- 28 సాయంత్రం 5 గంటల వరకు ప్రచారం ముగించాలి
- ఎన్నికల ఏర్పాట్లపై నోడల్, సెక్టార్ అధికారులతో సమీక్షా సమావేశం
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా

మెదక్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల నియమావళిలో భాగంగా ఆదివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎన్నికల సరళిపై ఈ నెల 30న జరిగే ఎన్నికల ఏర్పాట్లపై నోడల్, సెక్టార్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 579 పోలింగ్ కేంద్రాల్లో మరొక సారి మౌలిక సదుపాయాలను పరిశీలించాలని , ఇంజినీర్లు, సెక్టార్ అధికారులకు, ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఎన్నికల నియమావళి ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఈ నెల 28 సాయంత్రం 5 వరకు ప్రచారం ముగించాలని అన్నారు. ఎంసీసీ, ఎఫ్ఎస్‌టీ టీంలు రాజకీయ పార్టీలు చేసే ప్రలోభాలును పసిగట్టలన్నారు. కమ్యూనిటీ సంఘాలతో భోజనాలు, ధర్మశాలలో, గెస్ట్ హౌస్‌ల్లో జరిగే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని, జిల్లాలో ఎన్నికలు ముగిసే వరకు పోలింగ్ కేంద్ర వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రం చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఎటువంటి ఎన్నికల ప్రచారం చేయరాదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రమేశ్, డీఆర్‌వో పద్మశ్రీ, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎన్నికల సిబ్బం ది పాల్గొన్నారు.

# రాజ్యాంగం భగవద్గీత లాంటిది..

- అధికారులు, ఉద్యోగులతో మెదక్ ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా ప్రతిజ్ఞ




ప్రతిజ్ఞ చేస్తున్న ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ రమేశ్

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 26 : భారతదేశ రాజ్యాంగం భగవద్గీత లాంటిదని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని చదివి రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాలని, ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కలెక్టరేట్‌లో అధికారులు, ఉద్యోగులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా ప్రతిపౌరుడు సమాజంలో జీవించడానికి సమాన హక్కులు, బాధ్యతలు కల్పించిందని, నేడు వ్యవస్థ సైతం రాజ్యాంగానికి లోబడి నడుస్తుందన్నారు. ప్రతి సమస్యకు జవాబు దొరుకుతుందని, కాబట్టి ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి లోబడి నడుచుకోవాలన్నారు, బలమైన దేశంగా ఉండడానికి కారణం మన రాజ్యాంగమేమనని, రాజ్యాంగం దేశానికి రక్షణ కవచంలా పనిచేస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్‌తో పరిగ్రహించి శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేముగా సమర్పించుకుంటున్నామన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ రమేశ్, డీఆర్వో పద్మశ్రీ, కలెక్టరేట్ కార్యాలయ ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీ-విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీ
# నంబర్లను వినియోగించుకోవాలి

**మెదక్ జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు సంజయ్ కుమార్**



రామాయంపేట మండలంలో సూచనలిస్తున్న జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు సంజయ్ కుమార్

మెదక్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ) : సాధారణ ఎన్నికల్లో భాగంగా ఆదివారం జిల్లాలోని రామాయంపేట వద్ద గల ఎస్‌ఎస్‌టీ చెక్ పోస్టను జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు సంజయ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి వాహనాన్ని కచ్చితంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అనంతరం రామాయంపేట మండలంలోని తొనిగండ్ల, డి.ధర్మారం, కోమట్‌పల్లి గ్రామాలను ఆయన సందర్శించారు. ఓటర్లకు ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ సీ-విజిల్, 1950 టోల్ ఫ్రీ నంబర్ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ఆయన వెంట జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కృష్ణమూర్తి, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.



మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఉప సర్పంచ్ రాజుయాదవ్.

-మనోహరాబాద్, నవంబర్ 26

## కేసీఆర్‌కు లక్ష్మాపూర్ వీరశైవలింగాయత్, రజక సంఘం మద్దతు

గజ్వేల్‌అర్బన్, నవంబర్ 26: రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ, సబ్బండవర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీ లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన వీరశైవ లింగాయత్, రజకసంఘం సభ్యులంతా మద్దతు తెలిపారు. ఆదివారం గ్రామంలో వీరశైవ లింగాయత్, రజక సంఘాల సమావేశాలను సర్పంచ్ కొలిచెల్మి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి చేయడంతో పాటు ముంపుగ్రామాల ప్రజలకు గత ప్రభుత్వాల కన్నా రెట్టింపు ప్యాకేజీలు ఇచ్చిన కేసీఆర్‌కే ఓటు వేసి గెలిపిస్తామంటూ మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతకింది స్వామి, వార్డు సభ్యులు రాములు, కనకరాజు, నాయకులు ఉన్నారు.



జీడిపల్లి, గొల్లగడ్డకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నేతలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

# గజ్వేల్‌లో లక్ష మెజార్టీ ఖాయం

మనోహరాబాద్, నవంబర్ 26 : సీఎం కేసీఆర్ లక్ష మెజార్టీతో గెలవడం ఖాయమని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మనోహరాబాద్ మండలం జీడిపల్లి, గొల్లగడ్డకు చెందిన 60 మంది బీజేపీ, కాంగ్రెస్ నేతలు సీఎం కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్కుల మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ నాయకుని రేఖమల్లేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎఫ్‌డీసీ చైర్మన్ కండు వా కప్పి ఆహ్వానించారు. నాయకులు సాయి, శేఖర్, మహేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.